చందూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పోచారం సురేందర్‌రెడ్డి

పెద్దవాల్గోట్‌లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు, నాయకులు

వర్నిలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

మాక్లూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

నగరంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లింల సందడి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 11 : జిల్లావ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు చేపట్టిన ఉపవాసాలను విరమించారు. ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఇండ్ల వద్ద బంధువులు, స్నేహితులకు పాయసాలు, విందు ఏర్పాటు చేసి రోజంతా సందడి చేశారు. వేల్పూర్ మండల కేంద్రంలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నందిపేట్, మాక్లూర్ మండల కేంద్రాల్లో జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.


బోధన్ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆర్మూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి


కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్‌లో..

రుద్రూర్‌లో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రెంజల్ మండలం కందకుర్తి ఈద్గా వద్ద ..

నవీపేటలో..


నందిపేట్ ఈద్గాలో..

మోర్తాడ్ ఈద్గా వద్ద..

సిరికొండ మండల కేంద్రంలో..

ఇందల్వాయి ఈద్గా వద్ద ..

సులేమాన్‌నగర్‌లో రంజాన్ వేడుకల్లో ముస్లింలు

కోటగిరిలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీ శంకర్‌పటేల్

ఆర్య క్షత్రియ మరాఠా సమాజ్ కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సభ్యులు

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 11 : ఆర్య క్షత్రియ మరాఠా సమాజ్ నూతన కార్యవర్గ ఎన్నికలు నాందేవ్‌వాడలోని విఠలేశ్వర ఆలయంలో గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా దిగంబర్‌రావు పవార్, ప్రధాన కార్యదర్శిగా నరేందర్ కదం, కోశాధికారిగా జ్యోతిశ్వర్ సంత్‌పాలేని ఎన్నికయ్యారు. నగరంలోని నాందేవ్‌వాడలో మరాఠా సమాజ్‌ను 50 ఏండ్ల క్రితం స్థాపించారని, సమాజ్ అభివృద్ధికి కృషిచేస్తామని నూతన అధ్యక్షుడు దిగంబర్‌రావు పవార్ తెలిపారు.

రసవత్తరంగా కుస్తీపోటీలు

కోటగిరి, ఏప్రిల్ 11: పొతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా హెగ్డోలి గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహించారు. కుస్తీపోటీల్లో పాల్గొనేందుకు మల్లయోధులు తరలివచ్చారు. గెలుపొందిన కుస్తీ వీరులకు గ్రామపెద్దలు నగదు రూపంలో బహుమానం అందజేశారు.

కేజీబీవీలో 6వ తరగతిలో ప్రవేశాలు

ముప్కాల్, ఏప్రిల్ 11: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి ఆర్.వినోద గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు సర్టిఫికెట్లు, 4 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో సంప్రదించాలని సూచించారు.

బాధితురాలికి ఎల్‌వోసీ మంజూరు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 11: ఉప్లూర్‌కు చెందిన జనగం సుజాత రెండు కిడ్నీలు చెడిపోయి బాధపడుతోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ సహకారంతో ఈ ఎల్‌వోసీ మంజూరైనట్లు బాధితురాలు సుజాత భర్త శ్రీనివాస్ తెలిపారు.

నేడు పొతంగల్‌లో పోచారం పర్యటన

కోటగిరి, ఏప్రిల్ 11 : పొతంగల్ మండలంలోని పలు గ్రామాల్లో మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి నేడు (శుక్రవారం) పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, జడ్పీటీసీ సభ్యుడు శంకర్ పటేల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు టాక్లీ, సోంపూర్ గ్రామాల్లో పర్యటించి, వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించనున్నట్లు తెలిపారు.

18 మంది రక్తదానం

బాల్కొండ, ఏప్రిల్ 11: మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ప్రాణదాన సంస్థ - ఆర్మూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 18 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు పండ్లు పంపిణీ చేశారు.

విరాళ దాతకు ఘన సన్మానం

ముప్కాల్, ఏప్రిల్11: మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం కోసం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్ తనవంతుగా రూ. లక్ష విరాళంగా అందించినట్లు జాతీయ క్రీడాకారుడు కె.గంగాధర్ తెలిపారు. గురువారం క్రీడాకారులు విరాళ దాత నాయకుడు సంతోష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, క్రీడాకారులు గంగారెడ్డి, దినేశ్, ప్రవీణ్, నవీన్, హరీశ్ పాల్గొన్నారు.

క్వింటాలు ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలి

■ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 11 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే వరికోతలు ప్రారంభమైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, బోనస్ ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతో ఇప్పటి వరకు కొనుగోళ్లు చేపట్టడం లేదని పేర్కొన్నారు. బోనస్ ఇవ్వడం దేవుడెరుగని, కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసినప్పటికీ.. ఎప్పుడు కొనుగోలు చేస్తారో తెలియక దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి లేదని.. ఇప్పటివరకు ధాన్యం తరలించడానికి మిల్లులను అలాట్‌మెంట్ చేయకపోవడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులకు మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉపాధి కూలీలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

ఉపాధిహామీ పనుల వద్ద మాట్లాడుతున్న నాయకులు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 11: ఉపాధి కూలీలకు రోజుకు కూలి రూ.300 చొప్పున ఇస్తున్నామంటూ బీజేపీ ప్రభుత్వం అవాస్తవాలు చెబుతున్నదని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేశ్, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కిషన్, కోశాధికారి అశోక్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఉపాధి పనులను గురువారం వారు పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీలకు రూ.300 రోజు వారి కూలి చెల్లిస్తున్న దాఖలాలు లేవన్నారు.

ముస్లింలకు పాల ప్యాకెట్ల పంపిణీ

రెంజల్, ఏప్రిల్ 11: రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు కాశం సాయిలు ముస్లింలకు గురువారం పాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయన వెంట ఉషకొయాల కుమార్ తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చంద్రకళ(ఫైల్)

నవీపేట, ఏప్రిల్ 11: మండలంలోని కోస్లీ శివారులో ఉన్న అలీసాగర్ లిఫ్టు కాల్వలో గురువారం ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు నార్త్ రూరల్ సీఐ సతీశ్‌కుమార్, ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. రెంజల్ మండలం బోర్గం గ్రామానికి చెందిన మంగళి చంద్రకళ(46) ఈనెల 10న ఉపాధిహామీ పనులకు అనిచెప్పి ఇంటి నుంచి వెళ్లింది. తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. కోస్లీ శివారులోని అలీసాగర్ కాల్వలో గురువారం మృతదేహం లభ్యమైంది. మృతదేహంపై తీవ్రగాయం ఉండడంతో ఎవరైనా హత్య చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

ముప్కాల్, (మోండోరా) ఏప్రిల్ 11: మెండోరా మండలం పోచంపాడ్ గోదావరి పుష్కర ఘాట్ వద్ద నదిలో సుమారు 40 నుంచి 45 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై జి.శ్రీనివాస్ యాదవ్ గురువారం తెలిపారు. సుమారు నాలుగు రోజుల క్రితం మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆచూకీ తెలిపిన వారు సీఐ ఫోన్ నంబర్ 87126 59859, ఎస్సై నంబర్ 87126 59864కు సమాచారం అందించాలని కోరారు.

కంప్యూటర్, టైలరింగ్ శిక్షణ కోసం

దరఖాస్తుల స్వీకరణ

ఇందల్వాయి, ఏప్రిల్ 11 : సెట్విన్ ఆధ్వర్యంలో కంప్యూటర్, టైలరింగ్ శిక్షణకు ఘన్‌పూర్ జీపీ భవనంలో ఉన్న కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సెట్విన్ అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఎస్సెస్సీ మెమో, ఆధార్‌కార్డు, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8985864424, 9700007149 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

కోటగిరిలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భీమ్‌గల్‌లో పూలే విగ్రహం వద్ద..

బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో ..

జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జ్యోతిబాపూలేకు ఘన నివాళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 11 : బహుజనుల సంక్షేమం కోసం కృషిచేసిన మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే దేశం కోసం చేసిన త్యాగాలు, సమసమాజ స్థాపన కోసం చేసిన కృషిచేసిన వక్తలు వివరించారు.

కమ్మర్‌పల్లిలో నివాళులర్పిస్తున్న ఏవైఎస్ నాయకులు

సాలూరాలో ..

ఆర్మూర్‌లో..

బోధన్‌లో ..

నగరంలోని అమరవీరుల పార్కులో నివాళులర్పిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు

సత్యశోధక్ పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ముప్కాల్‌లో ఉపాధ్యాయులు..

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.

NT-311979_All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హనుమాన్ జంక్షన్ వద్ద సావిత్రీబాయి, జ్యోతిబాపూలే విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం, టీఎన్జీవోస్ ప్రతినిధులు

జ్యోతిబాపూలే, సావిత్రీబాయి పూలే విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 11 : జిల్లా కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న విగ్రహాల పార్కులో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు గురువారం భూమిపూజ చేశారు. నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, బీసీ సంఘ ప్రతినిధులు హాజరై విగ్రహ ఏర్పాటు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నరాల సుధాకర్, బుస్సా ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, దేవేందర్, శంకర్, శ్రీలత, చంద్రమోహన్, గోపాలకృష్ణ, రవి, గంగాధర్, స్వామి, బసవరాజు, రమణస్వామి, శేఖర్, ఉమేశ్ పాల్గొన్నారు.